# తెలంగాణ పోలీసు వెబ్‌సైట్‌పై మళ్లీ హ్యాకర్ల దాడి

## హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల వెబ్‌సైట్లపై మాల్వేర్..

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసు శాఖ వెబ్‌సైట్లపై హ్యాకర్లు మరోసారి దాడి చేశారు. ఇంతకు ముందు డిజిపి కార్యాలయ వెబ్‌సైట్‌ను కొన్ని రోజుల పాటు హ్యాక్ చేసిన సైబర్ నేరగాళ్లు ఆ తరువాత హైకోర్టు వెబ్‌సైట్‌నూ ఇదే తరహాలో హ్యాక్ చేయడం తెలిసిందే. వీటిని చక్కదిద్దేందుకు ఐటి నిపుణులకు చాలా సమయం పట్టింది. ఇక తాజాగా హైదరాబాద్, సైబరాబాద్ ట్రై కమిషనరేట్ల వెబ్‌సైట్లు హ్యాకింగ్‌కు గురవడంతో పది రోజులుగా పనిచేయడం లేదు. ట్రై కమిషనరేట్ల వెబ్‌సైట్లలోని లింకులు ఓపెన్ చేస్తే అధికారిక సమాచారం బదులు బెట్టింగ్ సైట్లు ఆన్‌లైన్ రుణ యాప్‌లు వస్తున్నాయి.

దీంతో పోలీసు శాఖలోని ఐటి విభాగం అధికారులతో పాటు ఈ వెబ్‌సైట్లను పర్యవేక్షించే నేషనల్ ఇన్‌ఫార్మటిక్స్ సెంట ర్ (ఎన్ఐసి) అధికారులు అప్రమత్తమై హ్యాకర్ల కోసం ఆరా తీస్తున్నా రు. ప్రస్తుతం ఈ వెబ్‌సైట్ల హ్యాకింగ్‌కు గల కారణాలను ఆరా తీస్తున్నారు. వీటి సర్వర్లను బలోపేతం చేస్తున్నారు. ఈ వెబ్‌సైట్లలో సైబర్ నేరగాళ్లు మాల్వేర్ వైరస్‌ను పంపి వుంటారని తద్వారా కీలక సమాచారం చోరీకి యత్నించి వుంటారని అధికారులు అనుమా నిస్తున్నారు. పోలీసు స్టేషన్ల వివరాలతో పాటు పోలీసు స్టేషన్ల నంబర్లు కూడా హ్యాక్ అయి వుంటాయని అధికారు లు భావిస్తున్నారు. రెండు మూడు రోజుల్లో పరిస్థితిని పూర్వపు స్థాయికి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.




బిసి భవన్ వద్ద మాట్లాడుతున్న బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ర్యాగ అరుణ్‌బాబు

# కామారెడ్డి డిక్లరేషన్ కోసం 11న ఢిల్లీలో ఎఐసిసి భవన్ ముట్టడి

## డాక్టర్ ర్యాగ అరుణ్‌బాబు

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** సమస్యల సాధనకై డిసెంబర్ 10న చలో ఢిల్లీ నిర్వహిస్తున్నట్లు బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి ఆర్.కృష్ణయ్య తనయుడు డాక్టర్ ర్యాగ అరుణ్‌బాబు పిలుపు నిచ్చారు. అలాగే 11వ తేదీన ఢిల్లీలోని ఏఐసీసీ భవన్‌ను ముట్టడిస్తామన్నారు. గురువారం బిసిభవన్‌లో జరిగిన సమావేశం నుద్దేశించి డాక్టర్ అరుణ్‌బాబు మాట్లాడుతూ 42 రిజర్వేషన్లు అమల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం ఎండగడతామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలులో కాంగ్రెస్ నిరక్ష్య వైఖరి గురించి కేంద్ర మంత్రులకు మెమొరండాలు అందిస్తామని పేర్కొన్నారు. ఢిల్లీ వేదిక కాంగ్రెస్‌పై జరిగే ఈ యుద్ధంలో ప్రతి బీసీ వేలాది సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలం గాణలో కామారెడ్డి డిక్లరేషన్ అమలు అయ్యేంత వరకు పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు చెరుకుల రాజేందర్, శ్రీనివాస్, సిద్ధార్థ,బాలయ్య, బాలరాజ్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# హిడ్మా, శంకర్‌లవి బూటకపు ఎన్‌కౌంటర్లే

## మరో 50 మందిని అరెస్టు చేసారు

## మావోయిస్టు కేంద్ర అధికార మీడియా ప్రతినిధి వికల్ప్ పేరిట మరో లేఖ విడుదల

**చర్ల, డిసెంబరు 4 ప్రభాతవార్త:** ఆపరేషన్ కగార్‌లో భాగంగా ఇటీవల మారేడుమిల్లి అటవీప్రాంత పరిధిలో జరిగిన ఎన్‌కౌంటర్లపై దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు మీడియా ప్రతినిధి వికల్ప్ పేరిట సంచలన లేఖను విడుదల చేసారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, దండ కారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి పిఎల్‌జిఎ మొదటి బెటాలియన్ కమాండర్ మడివి హిడ్మాతోపాటు మరో ఐదుగురు, ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు టెక్ శంకర్ లవి ముమ్మాటికీ హత్యలేనని లేఖలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు ఎన్‌కౌంటర్లలో 13మందిని ఎన్‌కౌంటర్ చేసారని అన్నారు. మరో 50 మందిని అరెస్టు చేశారని పేర్కొన్నారు.ఈ రెండు భూటకపు ఎన్ కౌంటర్లకు విజయవాడకు చెందిన కలప వ్యాపారి దళం నుండి పారిపోయిన కోసాల్ సభ్యుడు ఇచ్చిన సమాచారంతోనే ఇలా జరిగిందని తెలిపారు.ఈ రెండు ఎన్ కౌంటర్లపై న్యాయవిచారణ చేపట్టాలని కోరారు. పలు దఫాలుగా జరిగిన హత్యలపై వెంటనే న్యాయవిచారణ జరిపించాలని, దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపాలని, దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు చేపట్టాలని పిలుపు నిచ్చారు. అరెస్ట్ అయిన 50 మంది మావోయిస్టులకు న్యాయ సాయం అందించాలని, వారి విడుదలకు కృషి చేయాలని ప్రజాపక్ష న్యాయ వాదులు, హక్కుల కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

# ఎవిఎం స్టూడియోస్ అధినేత శరవణన్ కన్నుమూత




**చెన్నై, డిసెంబరు 4:** ప్రముఖ కోలివుడ్ నిర్మాత ఎవిఎం నిర్మాణసంస్థ అధినేత ఎవిఎం శరవణన్(85) పరమపదించారు. చెన్నైలోని ఆయన నివాసంలో గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారు. తమిళం, తెలుగు, మళయాళం, హిందీభాషల్లో శరవణన్ పలు హిట్ చిత్రాలు నిర్మించి పేరుప్రఖ్యాతులు పొందారు. ఎవిఎం బ్యానర్‌పై మొత్తం 300 సినిమాలకుపైగా నిర్మిం చారు. తెలుగులో సంసా రం ఒక చదరంగం, ఆ ఒక్కటి అడక్కు, మెరుపుకలలు, జెమిని, శివాజీ వంటి సినిమాలు అందించారు. శరవణన్ మృతితో చిత్రపరిశ్రమలో విషాదం నెలకొంది. తమిళనాడు సీఎం స్టాలిన్, రజనీకాంత్, ప్రముఖనటుడు సూర్య తండ్రి శివకుమార్ తదితరులు శరవణన్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. శరవణన్ ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఎపి డిప్యూటీసీఎం పవన్‌కళ్యాణ్ అన్నారు. తాను చిన్నవయసులో శరవణన్‌ను కలి సానని, ఎవిఎం స్టూడియోస్‌లో ఎన్నో పాఠాలు నేర్చుకున్నట్లు నటుడు విశాల్ గుర్తుచేసుకున్నారు. తెలుగుచిత్రాల్లో చిరంజీవి నటించిన పున్నమినాగు చిత్రం తరాల అంతరంలేకుండా అందరినీ ఆకట్టుకుంటున్నదని ప్రముఖులు వెల్లడించారు.

# నేతలకు మార్గదర్శకుడు రోశయ్య

## నిండైన తెలుగుదనానికి అద్దం

## స్పీకర్ జి.ప్రసాద్‌కుమార్, కౌన్సిల్ ఛైర్మన్ సుఖేందర్‌రెడ్డి

## ఘనంగా 4వ వర్ధంతి వేడుకలు



రోశయ్య చిత్రపటానికి నివాళులర్పించిన తర్వాత వి.హనుమంతరావును ఘనంగా సత్కరిస్తున్న సుఖేందర్‌రెడ్డి, ప్రసాద్‌కుమార్, పొన్నం, దయానంద్, నరసింహారెడ్డి, కాల్వ సుజాత తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), డిసెంబరు 4, ప్రభాతవార్త :** సమైక్య ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య రాజకీయ నాయకులందరికీ మార్గ దర్శకుడు, ఆయన రాజకీయ చరిత్రను నాయకులంతా తెలుసుకొని నేర్చు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేం దర్‌రెడ్డి అన్నారు. రోశయ్య సమయ స్ఫూర్తి ఎనలేనిదని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమేర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం రోశయ్య జయంతి, వర్ధంతులను ప్రభుత్వపరంగా నిర్వహించాలని నిర్ణయించడం అభినందనీయమన్నారు. రోశయ్య జీవితం భావితరాలకు దిక్సూచి అన్నారు. నిండైన తెలుగుదనానికి నిదర్శనం కొణిజేటి రోశయ్య అని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గవర్నరుగా నియమితమై బిజెపి ప్రభుత్వంలో కూడా కొనసాగిన అరుదైన వ్యక్తుల్లో ఒకరు రోశయ్య అన్నారు. రాజకీయంగా ఏ పార్టీలో ఉన్నా వ్యక్తిగతంగా అందరికీ అజాతశత్రు అన్నారు. ఆయన అద్భుతమైన ప్రసంగాలు, వాక్ధాటికి మరెవ్వరూ సరిలేరన్నారు. నూతన శాసన సభ్యులకు రోశయ్య ప్రసంగాలు ఒక పుస్తకమని, చట్టసభలకు గౌరవాన్ని ఇనుమడింప జేయడంలో రోశయ్య కృషి మరువలేనిదన్నారు. దేశంలో రాష్ట్ర ఆర్థిక మంత్రిగా పదహారుసార్లు అత్యధికంగా శాసన సభలో రాష్ట్ర ఆర్థిక బడ్జెన్‌ను ప్రవేశపెట్టిన ఘనత కేవలం రోశయ్యదేనని స్పష్టం చేశారు. ఆర్థిక క్రమశిక్షణతో అప్పులు చేయకుండా ఆడంబరాలకు పోకుండా ఉన్న వనరులను బడ్జెట్‌లో సర్దుబాటు చేయడంలో ఆయనది అందెవేసిన చెయ్యని కొనియాడారు. కొణి జేటి రోశయ్య నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని హైదరాబాద్ నగర నడిబొడ్డులో ఏర్పాటు చేయడం, జయంతి వర్ధంతులను అధికారికంగా నిర్వహించడం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదర్శ నాయకులకు గౌరవమిచ్చి మన సంప్రదాయాన్ని చాటారన్నారు. చివరిగా నేటి రాజకీయ నాయకులంతా రోశయ్య ఆదర్శంగా తీసుకోవాలని ప్రసాద్‌కుమార్ సూచించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ రోశయ్య ఎన్నడూ ఏ పదవినీ ఆశించలేదని, పార్టీ అప్పగించిన బాధ్య తను క్రమశిక్షణతో సమర్థవంతంగా నిర్వర్తించారని అన్నారు. రాజకీయాలకు అతీతంగా అనుభవజ్ఞుడిగా అందరి గౌరవాభిమానాలు చూరగొన్న ఆధునిక కాల భీష్ముడని కొనియాడారు.

రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, కొణిజేటి రోశయ్య మెమోరియల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం రవీంద్రభారతిలో కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతి సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గుత్తా సుఖేందర్‌రెడ్డి, గడ్డం ప్రసాద్‌కుమార్, విశిష్ట అతిథులుగా మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, ఎమ్మెల్సీ దయానంద్, రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాల కుడు డా. ఏనుగు నరసింహారెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కల్వ సుజాత, మాజీమంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, ఆమంచి కృష్ణమోహన్, మాజీ ఎమ్మెల్సీలు సత్యనారాయణరాజు, రుద్రరాజు పద్మరాజు, మాజీ ఛైర్మన్లు కె.దామోదర్‌గుప్తా, ఉప్పల శ్రీనివాసగుప్త, ట్రస్టు సభ్యులు కొణిజేటి శివ సుబ్బారావు తదితరులతో కలిసి జ్యోతి వెలిగించి రోశయ్య చిత్ర పటానికి పుష్పాలతో ఘననివాళులర్పించారు. అనంతరం మాజీ రాజ్యసభ, పిసిసి సభ్యుడు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి.హనుమంతరావును ఘనంగా సత్కరించారు.




మీడియాతో మాట్లాడుతున్న బస్తర్ ఐజి సుందర్‌రాజ్

# తాజా ఎన్‌కౌంటర్‌లో 19 మంది మృతి

## ఆపరేషన్ కగార్ ఉధృతం: బస్తర్ ఐజి సుందర్‌రాజ్

**చర్ల, డిసెంబరు 4 ప్రభాతవార్త:** చత్తీస్‌గఢ్ చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను మరింత ఉధృతం చేస్తామని, మావోయిస్టులు ఇప్పటికైనా లొంగిపోయి ప్రాణాలను కాపాడుకోవాలని బస్తర్ ఐజి సుందర్‌రాజ్ బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్‌లు సూచించారు. పశ్చిమ బస్తర్ డివిజన్ ప్రాంతంలోని భైరమ్‌గఢ్ జాంగ్లా నైమెడ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కచిల్వార్ పొటెనార్ మరఖేడ్ అటవీ ప్రాంతంలో బుధవారం భద్రతా బలగాలకు మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పుల్లో భద్రతా బలగాలు భారీ విజయాన్ని సాధించాయని అన్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లో 18 మంది మావోయిస్టులు చనిపోయారని, ఇందులో పిఎల్‌జిఎ బెటాలియన్ 2 కమాండర్ మెడియం మృతి చెందారని కమిటీ సభ్యుడు సోను ఓయమ్ రేను ఓయయ్‌తోపాటు 9 మంది మహిళలు ఉన్నారని అన్నారు. పెద్దమొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని వీటిలో ఏకే 47 ఏడు ఎస్ఎల్ఆర్ 5 ఇన్సాస్ రైఫిళ్లు 303 రైఫిల్స్ 12బోర్ సింగిల్ షాట్ రైపిల్స్ మావోయిస్టు సామాగ్రి పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.

బస్తర్ ప్రాంతంలో ఇప్పుడు మావోయిస్టు కార్యకలా పాలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయని గత ఏడాది కాలంలో డివిజన్‌లో 469 మంది సీనియర్ క్యాడర్ మృతి చెందారని ఆపరేషన్ మరింత ఉధృతం చేస్తామని అన్నా రు. మావోయిస్టుల కాల్పుల్లో మృతి చెందిన జవాన్లకు ఘన నివాళి అర్పించినట్లు వెల్లడించారు.

**ORIZEN INFO TECHNOLOGIES PVT. LTD.**
**Email: recruitmentsorizenitpl@gmail.com; Ph. No: 8074898206**

**Recruitment for the posts of District co-ordinator, Mandal Supervisor & Village Field Officer under One nation one ration Door-to-Door survey Project on purely out-sourcing basis for a period of 6 months**

| Post Details | Qualification | Salary |
|---|---|---|
| District Co-ordinator (2) | Any Bachelor's degree or PG | 30,000/- per month |
| Mandal Supervisor (3) | Intermediate (10+2) or any Bachelor's degree | 25,000 per month |
| Village Field Officer / Village Survey Officer (6) | SSC or Intermediate | 20,000 per month + TA & DA |

Applications are invited ONLINE from qualified applicants starting from 05.12.2025 and the last date to submit resume is 15.12.2025 upto 5 PM.

# మయన్మార్‌లో సైబర్ నేరాల అడ్డాలకు యువకులు

## పురిగొల్పిన నేరగాళ్ల అరెస్టు

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ సైబర్ నేరాలు జరిగే గోల్డెన్ ట్రయాంగిల్‌లోని మయన్మార్‌లో గల సైబర్ నేరాల అడ్డాలకు భారత్‌కు చెందిన నిరుద్యోగ యువకులను పంపుతున్న ఐదుగురు కేడీలను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టిజిసిఎస్‌బి) అరెస్టు చేసింది. వీరంతా భారత్‌కు చెందిన కన్సల్టన్సీల నిర్వాహకులు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి కీలక పత్రాలను జప్తు చేశారు. దీనికి సంబంధిం చిన వివరాలను టిజిసిఎస్‌బి డైరక్టర్ శిఖా గోయల్ గురువారం మీడియాకు వెల్లడించారు. గత నెలలో శరణ్, జీవన్ రెడ్డి అనే ఇద్దరు నిరుద్యోగులు మియ న్మార్‌లోని సైబర్ నేరాల అడ్డాలలో ఉద్యోగం నెపంతో బందీలుగా వుండి తప్పించుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు టి జిసిఎస్‌బి కేసు నమోదు చే సుకుని విచారించగా ఈ గోల్‌మాల్‌కు పాల్పడంది కొత్తగూడెంకు చెందిన వాసం గోవర్ధన్ (35), వరంగల్ జిల్లా గోకుంట తాండకు చెందిన బానోతు మదన్‌లాల్ (30), మైసూరుకు చెందిన సయ్యద్ మొహమ్మద్ మదాని (21), కృష్ణా జిల్లా గన్నవరంకు చెందిన సుగ్గన్న సుధీర్ (26), తిరుప తికి చెందిన గంగల నవీన్ (26)లుగా తేలడంతో వీరిని అరెస్టు చేశారు. ఈ ఐదుగురు ఒక పథకం ప్రకారం నిరుద్యోగులకు వి దేశాల్లో మంచి వేతనాలతో కూడిన ఉన్నత ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి వారిని మియన్మార్‌తో పాటు సమీపంలోని ఇతర ప్రాంతాలలో గల సైబర్ నేరాల అడ్డాల నిర్వాహకులకు అప్పగిస్తుంటారు. అక్కడ నిరుద్యోగులచే బలవంతంగా 16 గంటల పాటు సైబర్ నేరాలు చేయిస్తారు. ఎదురు తిరిగిన వారిపై దాడులు చేస్తారు. ఇందులో కొందరు తప్పించు కుని రావడంతో ఐదుగురు నేరగాళ్ల ఆచూకీ తెలిసింది. వీరిని అరెస్టు చేయడంతో వీరి వెనుక వున్న వారి గురించి ఆరా తీస్తున్నారు. కాగా ఈ తరహా మోసాల పట్ల నిరుద్యోగులు జాగ్రత్తగా వుండాలని టిజిసిఎస్‌బి డైరక్టర్ శిఖా గో యల్ కోరారు. ఈ నేరగాళ్లను అరెస్టు చేసిన టిజిసిఎస్‌బి అధికారు లను ఆమె అభినందించారు.

# కోతుల సమస్య పరిష్కారానికి నోడల్ ఏజెన్సీ అవసరం

## లోక్‌సభలో బిజెపి చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**హైదరబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా ముఖ్యంగా తెలంగాణలో కోతుల బెడదతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, పండ్లు, కూరగాయల తోటలు కోతుల కారణంగా తొలగించుకొంటున్నారని బిజెపి చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వానరాల దాడుల్లో స్కూల్ విద్యార్థులు కూడా చనిపోతున్నారని మధ్యాహ్న భోజనం చేయలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కోతుల నివారణ కోసం అధికారుల వద్దకు వెళితే ఈ సమస్య తమ శాఖ కిందకు రాదని ప్రభుత్వ శాఖలు తప్పించుకుంటున్నాయని చెప్పుకొచ్చారు. వానరాల సమస్య ఏ శాఖ కిందకు వస్తుందో చెప్పాలని ప్రశ్నించారు. పెద్దమొత్తంలో వానరాలు పంటలను పాడు చేస్తున్నాయని చెప్పుకొచ్చారు. ఈ సమస్యను నివారించేందుకు జాతీయ స్థాయిలో కార్యక్రమం చేప ట్టాలని సూచించారు. కోతుల సమస్యపై గురువారం లోక్‌సభ జీరో అవర్‌లో ఎపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడారు.

కోతుల సమస్య చిన్న విషయం లాగా అనిపిస్తోందనీ కానీ అందరూ ఈ సమస్య గురించి తెలుసుకుని నవ్వుతారని పేర్కొన్నారు. తెలం గాణతో పాటు దేశంలోని చాలా రాష్ట్రాల్లో కోతుల సమస్య ఉందని గుర్తుచేశారు. ఈ విషయంలో నోడల్ ఏజెన్సీ అవసరమని చెప్పారు. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కోతుల సమస్యను ప్రజలు ప్రస్తావిస్తున్నారని గుర్తు చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో కూడా ఈ సమస్య ఒక ఎజెండాగా మారిందని పేర్కొన్నారు. వానరాల సమస్యను పరిష్కరిస్తే సర్పంచ్‌గా గెలిపిస్తామని ప్రజలు అంటున్నారని ఆయన తెలిపారు.దేశ రాజధాని ఢిల్లీలో కూడా ఈ సమస్య తీవ్రంగా ఉందని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు.

# ఐ బొమ్మ రవి కస్టడీ, బెయిల్‌పై ముగిసిన వాదనలు

## నేడు తీర్పు

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** పైరసీ కేటుగాడు ఇమ్మంది రవి అలియాస్ ఐ బొమ్మ రవి బెయిల్ పిటిషన్‌తోపాటు అతన్ని మరోదఫా కస్టడీ కి ఇవ్వాలని పోలీసు శాఖ దాఖలు చేసిన పిటి షన్‌పై నాంపల్లి కోర్టులో వాదనలు ముగి శాయి. దీనిపై తీర్పు రిజర్వ్ చేసిన న్యాయ మూర్తి శుక్రవారం తన నిర్ణయాన్ని ప్రకటిస్తానని తెలి పారు. ఈ సందర్భంగా అటు రవి తరపు న్యాయ వాది ఇటు పోలీసు శాఖ తరపున వాదించిన న్యాయవాది కోర్టులో తమ వాదనలను గట్టిగానే వినిపించారు. రవిపై దాఖలైన ఇతర కేసుల్లో అతన్ని విచారించాల్సి వున్నందున కస్టడీకి ఇవ్వా లని పోలీసు శాఖ తరపున వాదించిన న్యాయవాది కోర్టును కోరారు. కేసు విచారణ సమ యంలో అతనికి బెయిల్ ఇవ్వడం సరైంది కాదని, అతను చేసిన నేరం చిన్నది కాదని సినిపరిశ్రమతో పాటు ఓటిటి రంగాన్ని తీవ్రంగా నష్టపరిచిందని న్యాయ వాది తెలిపారు.

అతన్ని నాలుగు కేసుల్లో వేరు వేరుగా విచారించాల్సి వుందన్నారు. అయితే దీనిని రవి తరపు న్యాయవాది ఖండించారు. రవిని ఇప్పటికే రెండు దఫాలుగా ఎనిమిది రోజుల పాటు విచారించారని, అతనిపై ఒకేఅంశానికి సంబం ధించి వేరు వేరుగా కేసులు నమోదు చేశారని, వీటిలో ఎలాంటి ఆధారాలు లేవని ఆయన వా దించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయ స్థానం రవి బెయిల్‌తో పాటు అతన్ని కస్టడీ కోరుతూ పోలీసు శాఖ దాఖలు చేసిన పిటిషన్‌పై తీర్పును రిజర్వ్ చేసింది. దీనిపై శుక్రవారం తీర్పును వెలు వరిస్తామని న్యాయమూర్తి తెలిపారు. కాగా పైరసీ కేటుగాడు రవికి పోలీసు శాఖ తరపున సైబర్ క్రైం విభా గంలో మంచి జీతంతో ఉద్యోగం ఆఫర్ వచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే దీనిని రవి తోసి పుచ్చాడని, కరేబియన్ దీవుల్లో రెస్టారెం ట్ పెడతానని అతని చెప్పినట్లు తెలిసింది.

# ఎడి సర్వేయర్ శ్రీనివాస్‌పై ఎసిబి దాడులు

## ఆదాయానికి మించిన ఆస్తుల ఫిర్యాదుతో తనిఖీలు

## ఆరు ప్రాంతాల్లో ఎసిబి బృందాల దాడులు



ఎడి శ్రీనివాస్ (ఫైల్)

**రంగారెడ్డి అర్బన్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా ఎడి సర్వేయర్ శ్రీని వాస్‌పై అవినీతి ఆరోపణలు, ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నట్లు ఫిర్యాదు నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ఏసీబీ అధికారులకు సోదాలు నిర్వహి స్తున్నారు. ఏకకాలంలో ఆరు ప్రాంతాల్లో సోదాలు కొనసాగు తున్నాయి. దాంతో కలెక్టరేట్‌లో కలకలం చెలరేగింది. క్షేత్రస్థాయి అధికారులు మొద లుకొని, ఐఎఎస్ అధికారుల కొరకు పట్టుపడు తుండటంతో తీవ్రవిమర్శలు వస్తున్నాయి. ఎడి సర్వే శ్రీనివాస్‌పై రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లోని ల్యాండ్ సర్వే కార్యాలయంలో సోదాలు కొనసాగుతుండగా గచ్చిబౌలిలోని మైత్రి హోమ్స్, ఆయన ఇంటిపై సోదాలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్, రంగా రెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలో ఏసీబీ సోదాలు నిర్వహిస్తున్నారు. ల్యాండ్ రికార్డ్స్ ఇడిగా పెద్ద ఎత్తున అక్రమాస్తులు సంపా దించినట్లు ఆయనపై ఆరోపణ లున్నాయి. మహబూబ్‌నగర్‌లో ఒక రైస్‌మిల్లు కూడా ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. పలు చోట్ల షెల్ కంపెనీల పేరుతో వ్యాపారాలు చేస్తున్నట్లు ఫిర్యా దులున్నాయి. ఈ నేపథ్యంలోనే రంగారెడ్డి కలెక్టర్ కార్యాల యంతోపాటు రాయ్‌దుర్గ, మైహోమ్ బుజాలో సోదాలు కొనసాగుతున్నాయి. రంగారెడ్డి కలెక్టరేట్‌లో ఏసీబీ దాడులు కొనసాగడం ఇది రెండోసారి. గతేడాది ఆగస్టులో అడిషనల్ కలెక్టర్ భూపాల్‌రెడ్డిపై సైతం ఏసీబీ దాడులు కొనసాగాయి.

రూ.8 లక్షల లంచం తీసుకుంటూ ఆయన పట్టుబడిన విషయం తెలిసింది. నేడు అక్రమ ఆస్తుల ఫిర్యాదు నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లోని ఎడి సర్వేయర్ శ్రీనివాస్‌పై సోదాలు నిర్వహిస్తున్నారు. ఆయనకు సంబం ధించిన అక్రమ ఆస్తులున్నాయన్న ఆరోపణలతో ఆరు ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు కొనసాగు తున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

**తెలంగాణ ప్రభుత్వం**
**ఫారం - 7**

కలెక్టర్, జయశంకర్ భూపాలపల్లి వారి డిక్లరేషన్ ప్రచురణ
(PUBLICATION OF DECLARATION)
(చట్టం-30/2013లోని సెక్షన్ 19(1)లోని సబ్ రూల్-1 రూల్ 25 ప్రకారం)
జయశంకర్ భూపాలపల్లి జిల్లా రాజపత్రం నెం. జె.ఎస్.కె.బి.హెచ్.పి.ఎల్/ఎల్.ఎ/35/2025 తేది: 22.11.2025
శ్రీయుత జిల్లా కలెక్టర్, జయశంకర్ భూపాలపల్లి వారి ఉత్తర్వులు నెం.బి/401/2024 తేది: 20.11.2024

తెలంగాణ ప్రభుత్వం జిల్లా కలెక్టర్ జయశంకర్ భూపాలపల్లి గారి ఆదేశానుసారం ఈ దిగువ నిర్దిష్ట పరిచిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా, కాటారం మండలము, గారేపల్లి గ్రామ శివారులోని భూములు విస్తీర్ణము ఎ. 04-26½ గుం. ప్రజాప్రయోజన నిమిత్తం అనగా కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా గారేపల్లిలోని స్టేజ్-II పంప్ హౌస్ నుండి రుద్రారం, పోలారం మరియు గారేపల్లి నీటి కుంటల వరకు 1.00 మీటర్ల వ్యాసం (సాధారణ భూమి) కలిగిన GRP ప్రెజర్ మెయిన్స్ (1.70 మీటర్లు & 1.60 మీటర్లు) మరియు MS ప్రెజర్ మెయిన్ వేయడం, గారేపల్లి గ్రామము, కాటారం మండలములోని బాధిత కుటుంబాలకు పునరావాస మరియు పునరాశ్రయమునకై ఈ దిగువ చూపిన పట్టా/ప్రభుత్వ భూములు అవసరము అయి ఉన్నదని భావించినందున భూసేకరణలో సముచిత పరిహారం మరియు పారదర్శక పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం-2013లోని సెక్షన్ 19(1) అనుసరించి ప్రకటన జారీచేయనైనది.

కావున జయశంకర్ భూపాలపల్లి జిల్లా, కాటారం మండలం, గారేపల్లి గ్రామములోని భూములు విస్తీర్ణము ఎ. 04-26½ గుం. భూమి యొక్క వివరములు, ఈ క్రింద చూపిన వాని భూసేకరణ పనుల ప్రారంభ నిమిత్తం డిక్లరేషన్ ప్రచురణ జారీ చేయనైనది.

**షెడ్యూల్**

గ్రా : గారేపల్లి మం : కాటారం జిల్లా : జయశంకర్ భూపాలపల్లి

| క్రమ సంఖ్య | సర్వే నెం. SDR ప్రకారంగా | భూమి స్వభావం (పట్టా/ ఇనాం/ ప్రభుత్వ) | పూర్తి విస్తీర్ణం (ఎ. గుం.) | పట్టదారుని పేరు భూభారతి రికార్డు ప్రకారంగా (S/o, D/o, W/o) | ఎంజాయర్ పేరు (మోకా సర్వే ప్రకారంగా) (S/o, D/o, W/o) | సర్వే విస్తీర్ణం (మోకా సర్వే ప్రకారంగా) (ఎ.గుం.)/ (చ. గజాలు) | చెట్లు/ నిర్మాణాలు | రిమార్క్సు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | 14 | పట్టా | 0-08 | తోట రాజయ్య తండ్రి: పాపయ్య | తోట రాజయ్య తండ్రి: పాపయ్య | 0-04 | - | |
| 2 | | | | తోట కిష్టయ్య తండ్రి: బుచ్చయ్య | తోట కిష్టయ్య తండ్రి: బుచ్చయ్య | 0-04 | - | |
| | | | | | మొత్తం | 0-08 | | |
| 3 | 15 | పట్టా | 0-08 | తోట రాజయ్య తండ్రి: పాపయ్య | తోట రాజయ్య తండ్రి: పాపయ్య | 0-04 | - | |
| 4 | | | | తోట కిష్టయ్య తండ్రి: బుచ్చయ్య | తోట కిష్టయ్య తండ్రి: బుచ్చయ్య | 0-04 | - | |
| | | | | | మొత్తం | 0-08 | | |
| 5 | 35 | పట్టా | 01-20 | పూరనంద కిషోర్ తండ్రి కమలమనోహర్‌రావు | పూరనంద కిషోర్ తండ్రి కమలమనోహర్‌రావు | 3630చ. గజాలు (ఎ.0-30గుం) | - | RDO, భూపాలపల్లి ప్రొసీడింగ్ నెం.C/ 353/2019 తేది: 02.04.2019 [illegible] |
| 6 | | | | పూర తండ్రి నందగోపాల్ కమలమనోహర్‌రావు | కిషోర్ తండ్రి పూర నందగోపాల్ కమలమనోహర్‌రావు | 3630చ. గజాలు (ఎ.0-30గుం) | - | |
| | | | | | మొత్తం | 7260చ. గజాలు (ఎ.01.20గుం.) | | |
| 7 | 113 | పట్టా | 01-06 1/2 | బొమ్మలక్ష్మి తండ్రి: బొమ్మ నమ్మిరెడ్డి | బొమ్మలక్ష్మి తండ్రి: బొమ్మ నమ్మిరెడ్డి | 0-36 1/2 | - | |
| | | | | తోట వెంకటస్వామి తండ్రి: కిష్టయ్య | తోట వెంకటస్వామి తండ్రి: కిష్టయ్య | 0-10 | - | |
| 8 | | | | కొట్టె రాజమౌళి తండ్రి: బాలయ్య కొట్టె శ్రీహరి తండ్రి: చంద్రయ్య రత్న మహేశ్వర్‌రెడ్డి తండ్రి: మొండయ్య చల్లా నారాయణరెడ్డి తండ్రి: మల్లారెడ్డి | | | | |
| | | | | | మొత్తం | 01-06½ | | |
| 9 | 120 | ప్రభుత్వ | 01-24 | మంత్రి మల్లయ్య తండ్రి: బానయ్య | మంత్రి మల్లయ్య తండ్రి: బానయ్య | 0-11 | - | |
| 10 | | | | మంత్రి పోచయ్య తండ్రి: బానయ్య | మంత్రి పోచయ్య తండ్రి: బానయ్య | 0-14 | - | |
| 11 | | | | మంత్రి లింగయ్య తండ్రి: బానయ్య | మంత్రి లింగయ్య తండ్రి: బానయ్య | 0-28 | - | |
| 12 | | | | మంత్రి రాజమల్లు తండ్రి: బానయ్య | మంత్రి రాజమల్లు తండ్రి: బానయ్య | 0-11 | - | |
| | | | | | మొత్తం | 01-24 | | |
| | | | | | మొత్తం | 04-26½ | | |

సెక్షన్ 15 చట్టం 30/2013 క్రింద భూసేకరణపై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) జారీచేయనైనది. ఇట్టి ప్రాజెక్ట్ నిర్మాణం భూసేకరణ ద్వారా ఏ కుటుంబం కూడా ఈ గ్రామంలో నిర్వాసితులు గావించబడరు.
భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో ఆ ఖనిజాలు ప్రాజెక్ట్ నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.
పైన చూపిన భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైన పని దినములలో మరియు కార్యాలయ పనివేళలలో జిల్లా కలెక్టర్ జయశంకర్ భూపాలపల్లి మరియు భూసేకరణ అధికారి మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, జయశంకర్ భూపాలపల్లి వారి కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సం/-. భూసేకరణ అధికారి & స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశంకర్ భూపాలపల్లి
సం/- అదనపు కలెక్టర్ (రెవిన్యూ), జయశంకర్ భూపాలపల్లి
సం/-. జిల్లా కలెక్టర్, జయశంకర్ భూపాలపల్లి

DIPR RO.NO: 917/LA/PP/Advt/Pub/2025-26

